www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 4 జులై 2025
5
చిత్తూరు

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక రద్దు

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమ షెడ్యూల్ కారణంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ వారి కార్యాలయం ప్రజా దర్బార్‌లో ప్రతి శుక్రవారం నిర్వహించే 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించడం లేదని ఎమ్మెల్యే గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రతిరోజు క్షేత్రస్థాయిలో ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో సాధించిన విజయాలను వివరిస్తున్నారు. ఇదే సమయంలో ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటున్నారు. ఇంటింటికీ మీ ఎమ్మెల్యే షెడ్యూల్ ముగిసిన తరువాత ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు పైవిషయాన్ని గమనించాలని కోరారు.

రైతులకు రూ.8 ఇవ్వాల్సిందే..

- పల్ప్ పరిశ్రమలకు సిఎం ఆదేశం
- అంతర్జాతీయ ప్రమాణాలతో పండించాలి
- జీఎస్‌టి తగ్గించాలన్న 'పల్ప్' యాజమాన్యం
- 'మధ్యాహ్న భోజనం' అంశం పరిశీలనలో

కుప్పంలోని కడపల్లి వద్దనున్న సిఎం స్వగృహంలో మామిడి రైతులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, శాంతిపురం

డిమాండ్‌కు తగిన పంటలనే రైతులు పండించాలని, మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమ యాజమాన్యం కలిసి పనిచేయాలని సిఎం హితబోధ చేశారు. గురువారం కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కడపల్లిలోని తన నివాసంలో ఉమ్మడి చిత్తూరు జిల్లా మామిడి రైతులు, పల్ప్ పరిశ్రమ ప్రతినిధులు, ప్రాసెసింగ్ యూనిట్లతో సిఎం సమావేశం అయ్యారు. రైతుల నుంచి తక్షణం మామిడి కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని ప్రాసెసింగ్, పల్ప్ పరిశ్రమలను సిఎం ఆదేశించారు. అదే సమయంలో పల్ప్ పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. మామిడి రైతులకు భవిష్యత్‌లోనూ ఎటువంటి సమస్యా లేకుండా ప్రభుత్వం వైపు నుంచి కార్యాచరణ చేపడతామని సిఎం హామీ ఇచ్చారు. మరోవైపు ఆర్డర్లు లేవని, నిల్వ చేసుకోడానికి స్థలం లేదని పల్ప్ పరిశ్రమలు మామిడిని కొనుగోలు చేయటం లేదని రైతులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. కొన్ని చోట్ల అన్ లోడింగ్ కోసమే 3-4 రోజుల సమయం పడుతోందని విన్నవించారు. దీనిపై స్పందించిన సీఎం తక్షణం ఉత్పత్తిని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రల ప్రతినిధులకు సూచించారు. మరోవైపు పాకిస్తాన్, ఆఫ్రికన్ దేశాల్లో దిగుమతి సుంకాలు లేవని , యూరోపియన్ దేశాల్లో దిగుమతి సుంకాలు ఎక్కువగా ఉన్నాయని మ్యాంగో పల్ప్ పరిశ్రమలు, ఎగుమతిదారులు సీఎం కు తెలియచేశారు. సుంకాలు తగ్గించేలా ఆయా దేశాలను ఒప్పించేందుకు కేంద్రంతో మాట్లాడాలని కోరారు. అలాగే మ్యాంగో పల్ప్ పై విధిస్తున్న జీఎస్టీని 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గించేలా మాట్లాడాలని సీఎంకు విన్నవించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జీఎస్టీ తగ్గింపు పై ఇప్పటికే కేంద్రానికి లేఖ రాశామని.. మరోమారు దీనిపై మాట్లాడతానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం ఎకరాకు 6-12 టన్నుల మేర మామిడి ఉత్పత్తి వచ్చిందని రైతులకు మంచి ధర రావాలని అలాగే ప్రాసెసింగ్ యూనిట్లు, పల్ప్ పరిశ్రమకు వయబిలిటీ రావాల్సి ఉందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం పథకంలో భాగంగా విద్యార్థులకు మూడు రోజుల పాటు మ్యాంగో జ్యూస్ ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని పరిశ్రమల ప్రతినిధులు ముఖ్యమంత్రి దష్టికి తీసుకువచ్చారు. అయితే విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో పోషకాహారంగా గుడ్డును అందిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ అంశంపై అధ్యయనం చేసి తదుపరి ఆలోచన చేస్తామని స్పష్టం చేశారు. మామిడి పంటలో ఎరువులు, పురుగుమందులు వాడకుండా అత్యుత్తమ విధానాలను అనుసరించి, అంతర్జాతీయ ప్రమాణాలతోమామిడిపండించాలని సూచించారు. వెయిటింగ్ లేకుండా మామిడి రైతులకు రూ.8 ధర చెల్లించి కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు.

చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఈ సమావేశంలో 33 మంది మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు, రైతులు పాల్గొన్నారన్నారు. చిత్తూరు జిల్లాలో 30 మామిడి ప్రాసెసింగ్ యూనిట్లు పనిచేస్తున్నాయని, వారి కంబైన్డ్ కెపాసిటీ ఏడువేల మెట్రిక్ టన్నులు కాగా, 6,500 మెట్రిక్ టన్నులు సేకరించడం జరుగుతోందన్నారు. ఇప్పటివరకూ 1.12 లక్షల మెట్రిక్ టన్నుల మామిడి కొనుగోలు చేశారని, ఇంకా 1.70 లక్షల మెట్రిక్ టన్నుల వరకూ ఉత్పత్తి రావాల్సి ఉందని సిఎంకు వివరించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే థామస్, చిత్తూరు ఎంపి డాక్టర్ దగ్గుమళ్ళ ప్రసాద్, రాష్ట్ర ఉద్యాన శాఖ కమిషనర్ శ్రీనివాసులు రెడ్డి, జెసి జి. విద్యాధరి, కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగన్మోహన్, మురళీమోహన్, ఏపీఎస్‌ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, హార్టికల్చర్ డీడీ మధుసూదన్ రెడ్డి, మామిడి రైతులు పాల్గొన్నారు.

డిజిటల్ నర్వ్ సెంటర్ ప్రారంభం

- ప్రజలకు నాణ్యమైన ఉచిత ఆరోగ్య సేవలు

ప్రజాశక్తి - శాంతిపురం:

కుప్పంలో టాటా కన్సల్టెన్సీ, బిల్‌గ్రేట్ ఫౌండేషన్ ద్వారా 'డిజిటల్ నర్వ్ సెంటర్' గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఈ సెంటర్ ద్వారా కుప్పం నియోజకవర్గంలోని 11 పిహెచ్‌సిలు, రెండు అర్బన్ హెల్త్ సెంటర్ల పరిధిలోని ప్రజలందరికీ నాణ్యమైన ఉచిత క్వాలిటీ హెల్త్ సర్వీసెస్ ఇస్తారన్నారు. ఆర్థిక భారం లేని నాణ్యమైన వైద్యసేవలను డిజిటల్‌నర్వ్ సెంటర్ ద్వారా త్వరితగతిన ప్రజలకు కన్సల్టేషన్ ద్వారా 155337 కాల్ సెంటర్ ద్వారా ఓపి రిజిస్టర్ చేసుకొని చికిత్స తీసుకోవచ్చు. ప్రతి ఒక్కరి ఆరోగ్య సేవలను ఇందులో పొందుపరిచి భవిష్యత్తులో వారికి వచే అనారోగ్య సమస్యలకు త్వరితగతిన చికిత్స చేయుటకు ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ఐడి నెంబర్‌తో ఎక్కడైనా ఎప్పుడైనా సులభంగా వైద్య సేవలు చేసుకోవచ్చున్నారు. కావున కుప్పం ప్రజలు పైసా ఖర్చు లేకుండా ఉచిత నాణ్యమైన త్వరితగతిన స్పెషాలిటీ వైద్య సేవలను పొందవచ్చు అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ప్రజలకు 50 శాతం వైద్యాన్ని నమ్మకంతో తగ్గించి, 50 శాతం చికిత్సతో తగ్గించవచ్చు అన్నారు. ప్రతి సంవత్సరం రాష్ట్ర బడ్జెట్లో 19 కోట్ల రూపాయలను ఆరోగ్యం నిమిత్తమై ఖర్చు పెడుతున్నామన్నారు. ఇందులో 20 శాతం డిజిటల్ నర్వ్ సెంటర్ ద్వారా ఖర్చు తగ్గించవచ్చున్నారు. అలాగే కుప్పం ప్రజలు తప్పకుండా రోజువారి కార్యక్రమంలో యోగా, ధ్యానం చేయడం వలన ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు అన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ మాట్లాడుతూ కుప్పం ప్రజలకు అదష్టం అని, ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవతో ఈ డిజిటల్ నర్వ్ సెంటర్ ను స్థాపించారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అనంతరం ముఖ్యమంత్రి గర్భవతులను, బాలింతలను, ఎన్‌సిడీ పేషంట్లను పలకరించి వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. ఎంఎల్‌సి శ్రీకాంత్, ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ కృష్ణబాబు, సిఎఫ్‌డబ్ల్యు వీరపాండ్యన్, కలెక్టర్ సుమిత్, డిఎంహెచ్‌ఓ డిటి సుధారాణి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ పద్మాంజలి, డిప్యూటీ డిఎంహెచ్‌ఓ గంగాదేవి పాల్గొన్నారు.

డిజిటల్ నర్వ్ సెంటర్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి

డిజిటల్ నర్వ్ సెంటర్ పనితీరును పరిశీలిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

డంపింగ్ యార్డును పూర్తిస్థాయిలో శుభ్రం చేయిస్తాం..

జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి చిత్తూరు అర్బన్ : చిత్తూరు వాసుల చిరకాల కోరిక సంతపేటలోని డంపింగ్ యార్డును పూర్తిస్థాయిలో శుభ్రం చేసి.. సుందరంగా మారుస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చెప్పారు. గురువారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్.అముద, కమిషనర్ పి.నరసింహ ప్రసాద్‌తో కలిసి నగరంలో సంతపేటలోని చిత్తూరు నగరపాలక సంస్థ డంపింగ్ యార్డులో జరుగుతున్న బయోమైనింగ్ పనులను పరిశీలించారు. బయోమైనింగ్ జరుగుతున్న తీరుపై జిగ్మా గ్లోబల్ ఎన్విరాన్మెంట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులతో చర్చించారు. అక్టోబర్ కల్లా డంపింగ్ యార్డులోని వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగించాలన్నారు. బయోమైనింగ్ చేస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి, ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం 'సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి మీ ఎమ్మెల్యే' కార్యక్రమం గొప్ప ఉద్దేశంతో చేపట్టడం జరిగిందన్నారు. ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేసిందని.. వీటన్నింటినీ వివరిస్తూ ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని మరో నాలుగేళ్లు మరింత ఉత్సాహంగా ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో చేపడుతున్నట్లు చెప్పారు. డంపింగ్ యార్డులో గత 30ఏళ్లుగా పేరుకుపోయిన సుమారు 1.20 లక్షల టన్నుల లేగసీ వేస్టును శుభ్రం చేసే పనులను ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. బయోమైనింగ్ ప్రక్రియ ద్వారా వ్యర్థాలను పూర్తిస్థాయిలో తొలగిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతున్న తీరుపై ప్రజలు ఎంతో సంతృప్తికరంగా ఉన్నారన్నారు. పింఛన్ సొమ్మును పెంచడం, మెగా డీఎస్సీ, తల్లికి వందనం వంటి పథకాలను ఇప్పటికే అమలు చేశామని, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేస్తామన్నారు. మహిళల కోసం ఎక్కువ సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ సందర్భంగా ఏళ్లనాటి సమస్యను పరిష్కరిస్తున్న ప్రభుత్వానికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.

డంపింగ్ యార్డ్ ను పరిశీలిస్తున్న ఇన్చార్జి మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

విభిన్న ప్రతిభావంతులకు ఉపకరణాలు పంపిణీ

దివ్యాంగులకు ట్రైసైకిల్స్ పంపిణీ చేస్తున్న కేంద్రమంత్రి రాందాస్ అధవాలే

ప్రజాశక్తి- చిత్తూరుఅర్బన్: పివికేఎన్ డిగ్రీ కళాశాలలో జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం, అలింకో ద్వారా వీల్‌చైర్స్, ట్రై సైకిల్స్, వినికిడి యంత్రాలు, తదితర ఉపకరణాలను పంపిణీ చేసి కార్యక్రమానికి కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ మంత్రి రాందాస్ అధవాలే, జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎంపీ డాక్టర్ దగ్గుమళ్ళ ప్రసాద్ రావు, చిత్తూరు శాసనసభ్యులు గురజాల జగన్మోహన్, ట్రైనీ కలెక్టర్ నరేంద్ర పాడల్, వీఆర్వో కె.మోహన్ కుమార్ పాల్గొన్నారు. కేంద్ర మంత్రి మాట్లాడుతూ చిత్తూరులో 8916 మంది విభిన్న ప్రతిభావంతులకు, వయోవృద్ధులకు రూ.4.69 కోట్లు విలువ పరికరాలను పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మాట్లాడుతూ సమాజంలో బుద్ధి మాంద్యం, అంగ వైకల్యం కలిగిన వారికి సహాయం అందించడానికి కూటమి ప్రభుత్వంతో కలిసి కొన్ని స్వచ్ఛంద సంస్థలు పనిచేస్తున్నాయని, అందులో అలింకో సంస్థ ఒకటని అని తెలిపారు. సామాన్య ప్రజలతో ఏమాత్రం తీసిపోరని నమ్మకం కలిగించేలా వారికి ఉపకరణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అంగవైకల్యం కలిగిన వారికి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ద్వారా రూ.6,000, రూ.10,000, రూ.15,000లు పెన్షన్ల అందజేయడం జరుగుతున్నదని, దీంతోపాటు అంగవైకల్యం కలిగిన వారికి ట్రై సైకిళ్ళు, బ్యాటరీ సైకిల్‌లు అందించడం జరుగుతుందన్నారు. అలింకో సంస్థ ద్వారా అర్హుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేసి వారికి కత్రిమ అవయవాలు, వినికిడి యంత్రాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రూ.4.69 కోట్లతో జిల్లాలోని 3,678 మందికి ఉపకరణాలను అందించడం జరిగిందన్నారు. ఎంఎల్‌ఏ గురజాలమాట్లాడుతూ చిత్తూరు నియోజకవర్గం సంబంధించి 68 మందికి ట్రై సైకిల్లు, 383 మందికి హీరింగ్ ఎయిడ్స్, 17 మందికి వీల్ చైర్స్ 110 టచ్ ఫోన్స్, 62 వాకింగ్ స్టిక్స్, 97 మందికి బ్లైండ్ వాకింగ్ స్టిక్స్, మొత్తం 970 మందికి ఉపకరణాలు అందించడం జరిగిందని తెలిపారు.

'వీకోట'కు ప్రభుత్వ వైద్యశాల

ప్రజాశక్తి- వి కోట : మండల పరిధిలోని కొంగాటం పంచాయతీలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనలో పాల్గొని తిరుగు ప్రయాణంలో కొంగాటం గ్రామంకు విచ్చేశారు. సత్యకుమార్ యాదవ్ ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య కుటుంబ సంక్షేమ, వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిసారి పలమనేరు నియోజకవర్గం కొంగాటంకు విచ్చేయడంతో వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సుమారు లక్ష జనాభా కలిగిన వికోట మండలంలో అతిపెద్ద గ్రామపంచాయతీ అయిన కొంగాటం పంచాయతీకి ప్రభుత్వ వైద్యశాలను మంజూరు చేయాలని కోరగా మంత్రి సానుకూలంగా స్పందించారు. స్థలాన్ని పరిశీలించి త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇవ్వడంతో ప్రజలు హర్షంవ్యక్తం చేస్తున్నారు.

తాత్కాలికంగా సమ్మె వాయిదా

రిలే నిరాహార దీక్షలు కొనసాగింపు

ప్రజాశక్తి - తిరుపతి సిటి: స్విమ్స్ కాంట్రాక్టు కార్మికులు రోజుకు గంటపాటు వినూత్నంగా నిరసనలు తెలపాలని నిర్ణయించడంతో, యాజమాన్యం వారిపై 'ఎస్మా' ప్రయోగించింది. దీంతో కడుపు మండిన కాంట్రాక్టు కార్మికులు గురువారం ఉదయం 'సమ్మెకు సై' అన్నారు. యాజమాన్యం చేసిన తప్పిదాన్ని సరిజేసేంత వరకూ, రాతపూర్వక హామీ నెరవేర్చే వరకూ సమ్మె విరమించేది లేదని ప్రతినబూనారు. మధ్యాహ్నం స్విమ్స్ డైరెక్టర్ ఆర్‌వి కుమార్ చర్చలకు పిలిపించారు. డైరెక్టర్, ఆర్డీవో రామ్మోహన్, ఎఎస్‌బి మనోహర్ ఆచారి సమక్షంలో మధ్యాహ్నం 12.30 నుంచి సాయంత్రం 4.30 వరకూ చర్చలు జరిగాయి. స్విమ్స్ డైరెక్టర్ అభ్యర్థన మేరకు సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేయాలని, యథావిధిగా రిలే నిరాహారదీక్ష కొనసాగించాలని స్విమ్స్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు తీర్మానించినట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి చెప్పారు.

ఎదిరిస్తే .... 'ఎస్మా'నా..!

రాతపూర్వక హామీ బేఖాతర్	కాంట్రాక్టు కార్మికులు 'సమ్మెకు..సై'
చర్చలతో తాత్కాలిక వాయిదా	కొనసాగనున్న రిలేనిరాహారదీక్ష

గురువారం ఉదయం సమ్మెలో భాగంగా..

ప్రజాశక్తి-తిరుపతి సిటి

తమను పర్మినెంట్ చేయాలి, రెండు మూడు రెట్లు వేతనాలు ఉన్న ఫలంగా పెంచాలి, పనిగంటలు తగ్గించాలి, మౌళిక వసతులు కల్పించాలి, సమానపనికి సమానవేతనం ఇవ్వాలి, కనీస వేతనాన్ని అమలు చేయాలి అంటూ కార్మికులు పోరాటాలు చేయడం చూస్తాం. చూస్తుంటాం..! కానీ స్విమ్స్‌లో కార్మికులు అవేవి కోరలేదు. కేవలం అధికారులు చేసిన తప్పిదాన్ని సరిచేసుకోవాలి, తమ హోదా పేరులో చిన్న మార్పు చేయాలని మాత్రమే కోరారు. లేబర్ కోర్టు, లేబర్ అధికారులు సైతం దాన్ని సరిచేయాలని సూచించారు. స్విమ్స్, టిటిడి అధికారులు సైతం తమ తప్పిదాన్ని అంగీకరించారు. కానీ దాన్ని సరిదిద్దుకునేందుకు మాత్రం ఇగో అడ్డొచ్చింది.. కార్మికులు తమకు న్యాయం చేయాలని కోరినందుకు టిటిడి, స్విమ్స్ యాజమాన్యం కార్మికులపై ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమవుతోంది. ఇదేమి అన్యాయం అని ప్రశ్నిస్తే 'ఎస్మా' బూచి చూపి, బెదిరింపులకు పూనుకోవడం శోచనీయం. విధిలేని పరిస్థితుల్లో యాజమాన్యం తీరుకు నిరసనగా కార్మికులు సమ్మెకు సై అనాల్సి రావడం గమనార్హం.

శ్రీవెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్). రాష్ట్రంలో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అతిపెద్ద ఆసుపత్రి. దేశంలోనే మహిళల కోసం ప్రత్యేకంగా వైద్య కళాశాల ఉన్న అనుబంధ ఆసుపత్రి. టిటిడి ఆధ్వర్యంలోని ఏకైక వైద్య విశ్వవిద్యాలయం. నిత్యం మూడు వేల మందికిపైగా ఓపి సేవలు, 350 నుంచి 500 వరకు అడ్మిషన్లు, 1050 పడకల సామర్థ్యం గల పెద్ద ఆసుపత్రి స్విమ్స్. పేరులో ఘనపాటే. కానీ కార్మికుల సమస్యలు విస్మరించడంలో పరిపాటి.

రెండు సంవత్సరాల క్రితం వరకు రాస్ సంస్థ ద్వారా స్విమ్స్‌లో పని చేస్తున్న వార్డు బాయ్స్‌ను టిటిడి విలీనం సందర్భంగా ఎస్‌ఎల్‌ఎస్‌ఎంపిసి (శ్రీలక్ష్మీశ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్)కు మార్పు చేశారు. ఈ సందర్భంగా వార్డు బాయ్స్‌గా ఉన్న వారిని శానిటరీ వర్కర్స్‌గా పేరు మార్చి సంబంధిత ఫైల్‌ను స్విమ్స్ అధికారులు టిటిడికి పంపారు. శానిటరీ వర్కర్స్ పేరు మార్పుతో రెండేళ్లగా వీరికి ఎలాంటి వేతనాలు పెరగడం లేదు. వీరితో పాటే పని చేస్తున్న సెక్యూరిటీకి సైతం ప్రస్తుతం నెలకు 21 నుంచి 23 వేల వేతనం వస్తోంది. వీరికి మాత్రం ఎక్కడేసిన గొంగళి అక్కడే అన్న చందంగా నెలకు కేవలం 13వేల రూపాయలు కూడా సక్రమంగా రావడం లేదు. ఇదేమని అధికారులను అడిగితే శానిటరీ వర్కర్స్ పేరు మార్పు విషయం వెలుగులోకి వచ్చింది. ఇది అధికారుల తప్పిదమే అని స్విమ్స్ సైతం అంగీకరించింది. అప్పటి నుంచి అనేక సార్లు స్విమ్స్ డైరెక్టర్లు, టిటిడి యాజమాన్యంకు వినతులు ఇచ్చినా, ధర్నాలు చేసినా, నిరసనలు తెలిపినా పట్టించుకోలేదు. విధిలేని పరిస్థితుల్లో స్విమ్స్ కాంట్రాక్టు వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఆందోళనకు కార్మికులు సిద్ధమయ్యారు. సమ్మె బాట పట్టిన కార్మికుల ఆవేదన వారి మాటల్లోనే....

ఆదుకోమన్నందుకు అగచాటు: కె.అరుణ

సంవత్సరాల తరబడి పని చేస్తున్న మాకు అన్యాయం జరుగుతోంది. ఆదుకోమని స్విమ్స్ యాజమాన్యాన్ని అడిగినందుకు మమ్మల్ని అగచాట్లు పాలు చేస్తున్నారు. ఆందోళనలు చేస్తున్నా కనీస స్పందన లేదు. ఇప్పటికైనా మాకు న్యాయం చేయాలి.

సమ్మెకు..సై అనక తప్పలేదు

రవి, యూనియన్ అధ్యక్షులు



రెండు సంవత్సరాలుగా మా సమస్యపై పోరాటం చేస్తున్నాం. ఏడాది కిందట స్వయంగా డైరెక్టర్ సమక్షంలో చర్చలు జరిపి, రాతపూర్వంగా ఒప్పందాలు చేసుకున్నాం. అవి అమలు కాలేదు. డిసిఎల్ ముందు జరిగిన చర్చల్లో సైతం స్విమ్స్ అధికారులు తప్పిదం జరిగిందని అంగీకరించారు. సమయం ఇస్తే పరిష్కరిస్తామన్నారు. పట్టించుకోకపోగా ఉద్యోగాలు ఊడపెరుకుతాం అంటూ బెదిరిస్తున్నారు. విధిలేని పరిస్థితుల్లో కార్మికులు సమ్మెకు సై అనాల్సి వచ్చింది. మరోసారి అధికారుల మాటలు నమ్మి సమ్మెను వాయిదా వేశాం.. రిలేదీక్షలు కొనసాగిస్తున్నాం. సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు.

9న జగన్ జిల్లా పర్యటన

స్థల పరిశీలన చేసిన వైసిపి ముఖ్యనేతలు

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: ఈనెల 9న బంగారుపాళ్యం మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన ఉంటుందని, ఇందుకోసం పాలేరు తిమోజిపల్లి గ్రామాల్లో స్థలాన్ని పరిశీలించినట్లు పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారు. గురువారం బంగారుపాళ్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దిగనున్న హెలిప్యాడ్ స్థలాన్ని, పర్యటన ఏర్పాట్లను, సభా స్థలాన్ని మాజీ మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ అధ్యక్షులు భూమిన కరుణాకర్ రెడ్డి, మాజీ మంత్రి ఆర్కే రోజా, మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి, మాజీ ఎంపీ రెడ్డెప్ప, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బి ధనుంజయ రెడ్డి పర్యవేక్షించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని వైసీపీ శ్రేణులు పిలుపునిచ్చాయి. అనంతరం మండల కన్వీనర్ రామచంద్ర రెడ్డి ఆధ్వర్యంలో స్థలపరిశీలన జరిగిందన్నారు. మామిడి పంట కొనుగోలుపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని మామిడి రైతులతో సమీక్ష సమావేశం జరిపేందుకు జగన్ వస్తున్నట్లు పేర్కొన్నారు.

అమరరాజా ఉద్యోగుల

వార్షిక వైద్యపరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - రేణిగుంట: అమరరాజా గ్రూప్ తమ ఉద్యోగుల ఆరోగ్య సంరక్షణ, నివారణాత్మక వైద్యసేవలను నిబద్ధతను నిరూపిస్తూ కరకంబాడి ప్రధాన కార్యాలయంలో 'మీ నంబర్లు తెలుసుకోండి.. మీ ఆరోగ్యాన్ని తెలుసుకోండి' అనే థీమ్‌తో వార్షిక వైద్యపరీక్షలను గురువారం ప్రారంభించింది. మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రమాదేవి గౌరినేని, చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఎన్.చంద్రబాబు, చీఫ్ సస్టైయినబిలిటీ ఆఫీసర్ ప్రశాంత్ తివారి ప్రారంభించారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యంపై శ్రద్ధ పెట్టాలి

ప్రజాశక్తి- పెద్దపంజాణి: మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలోని గ్రామాల్లో నిరంతరం పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను చేపట్టాలని ఎంపిడిఓ బాలాజి, ఈఓఆర్డి శారదా దేవి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. గురువారం కోగిలేరు, పెద్దవెలగటూరు గ్రామపంచాయతీలో పారిశుద్ధ్య నిర్వహణ కార్యక్రమాలను ఎంపిడిఓ, ఈఓఆర్డి పరిశీలించారు. పంచాయతీ కార్యదర్శి బాలాజీతో కలిసి ఇంటింటా చెత్త సేకరణ గురించి, ప్లాస్టిక్ నివారణ, పంచాయతీ ద్వారా చేపడుతున్న పారిశుద్ధ్య నిర్వహణా కార్యక్రమాల గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. అంటు వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య నిర్వహణలో పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. తాగునీటి నాణ్యతా పరీక్షలను అన్ని గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ నిర్వహించాలన్నారు.

ఉద్యోగ నైపుణ్యాలను అందిపుచ్చుకోండి..

ప్రజాశక్తి- కుప్పం రూరల్: ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న తర్వాత ఉద్యోగాలు సంపాదించడానికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.చిదంబరం విద్యార్థులకు సూచించారు. కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ వారి ఆధ్వర్యంలో వన్ మిలియన్ వన్ బిలియన్ అనే సంస్థ ద్వారా విద్యార్థులకు అవసరమైన ఉద్యోగ నైపుణ్యాలపై గురువారం కళాశాల ఆవరణలో శిక్షణ అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు మార్కులతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకుంటేనే ఉద్యోగాలు సాధించే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా వన్ మిలియన్ వన్ బిలియన్ సంస్థ ప్రతినిధులు విద్యార్థులకు ఉచితంగా ఉద్యోగ నైపుణ్యాలపై శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వి.నారాయణమూర్తి, ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ సి.రాజ్యలక్ష్మి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్, అధ్యాపకులు డాక్టర్ కె.మాధవి, డాక్టర్ చంద్రబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహం ధ్వంసం చేసిన వారిని శిక్షించాలి

ప్రజాశక్తి- వి కోట: అన్నమయ్య జిల్లా మదనపల్లి సమీపంలోని అంకిశెట్టిపల్లి గ్రామం వద్ద బుద్ధుని కొండపై నెలకొల్పిన బుద్ధ భగవానుని విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని రాష్ట్ర భారతీయ అంబేద్కర్ సేన అధ్యక్షులు గణపతి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన వీకోటలోని అంబేద్కర్ కూడలిలో గురువారం భారతీయ అంబేద్కర్ సేన తరపున నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వారు మాట్లాడుతూ బుద్ధుని కొండపై భారతీయ అంబేద్కర్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో గతంలో బుద్ధ భగవానుని విగ్రహాన్ని నెలకొల్పారని, బుధవారం గుర్తుతెలియని దుండగులు బుద్ధుని విగ్రహం నుండి తలను వేరుచేసి ఆయన పాదాల దగ్గర పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆ ప్రాంతంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన దుండగులు ఈ దౌర్జన్యకాండకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటనకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలనిడిమాండ్ చేశారు. నాయకులు దొరస్వామి, వినోద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపి బూత్ కమిటీలు ఏర్పాటు

ప్రజాశక్తి- కార్వేటినగరం: కార్వేటి నగరం మండల టిడిపి పరిశీలకులు సప్తగిరి ప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం బూత్ కమిటీ, గ్రామ కమిటీ అధ్యక్షుల పేర్లను ప్రకటించారు. మండలంలోని 22 పంచాయతీల వారీగా గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి సమావేశంలో పరిచయం చేశారు. అనంతరం సప్తగిరి ప్రసాద్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. గత వైసిపి పాలనలో అవినీతి అక్రమాలు తప్ప అభివృద్ధి శూన్యం అన్నారు. రాజా, చంగల్ రాయ యాదవ్, రాజేందర్ రెడ్డి, రవి యాదవ్, వాసుదేవ రెడ్డి, జనార్ధన్ రాజు, తిరుమల నాథ్, బిగాల రమేష్, రవికుమార్, గురువర్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి - రేణిగుంట: అల్లూరి జయంతి పురస్కరించుకుని తిరుపతిలోని వివిధ హైస్కూళ్లల్లో వేమన విజ్ఞాన కేంద్రం, జెవివి ఆధ్వర్యంలో గురువారం ప్రతిభాపరీక్ష నిర్వహించారు. అల్లూరి జీవితం, స్వాతంత్ర్యోద్యమంలో వారి పాత్ర, మన్యం పోరాట గాథలు తదితర అంశాలపై ప్రశ్నాపత్రాన్ని రూపొందించి విద్యార్థుల్లో అల్లూరి పోరాట స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేసినట్లు వేమన విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు పంచముఖేశ్వరరావు, నెల్లూరు మునిలక్ష్మి, నడ్డినారాయణ, బాలాజీ చౌదరి, మల్లారపు నాగార్జున, ఒ.ప్రమోద్, ఒ.వెంకటరమణ, కుప్పస్వామి పేర్కొన్నారు. భారతీయ విద్యాభవన్, పూలే గురుకుల పాఠశాల, ఎస్‌జిఎస్ హైస్కూల్, ఓరియంటేషన్, రేణిగుంటలోని ట్రైబల్ వెల్ఫేర్, బాలికల ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమం జరిగిందని పేర్కొన్నారు.

అమరాలో శస్త్ర చికిత్స విజయవంతం

ప్రజాశక్తి - రేణిగుంట: అమరా ఆస్పత్రిలో 70 ఏళ్ల వయస్సున్న నంద్యాల జిల్లా చగలమర్రి గ్రామానికి చెందిన వెంకట సుబ్బయ్యకు అబ్డోమినల్ ఆఒర్టిక్ అన్యూరిజమ్ (బృహద్ధమని వాపు) చికిత్స విజయవంతంగా నిర్వహించారు. ఆయన పొట్ట భాగంలో అస్పష్టమైన నొప్పి, శ్వాస తీసుకోవడంలో

ఇబ్బంది ఉండడంతో ఆస్పత్రిలో సంప్రదించారు. తక్షణమే చికిత్స చేయకపోతే పగిలిపోయే ప్రమాదం ఉండేది. ఈ శస్త్ర చికిత్సను డాక్టర్ కె.వెంకట శివకృష్ణ, ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్, డాక్టర్ వెంకటేష్ గురజాల, డాక్టర్ ఎం.నాగరాజు, డాక్టర్ సయ్యద్ మహ్మద్ నౌషాద్ విజయవంతంగా నిర్వహించినట్లు సిఒ ఒ.భాగ్యలక్ష్మి తెలిపారు.

నకిలీ వెబ్‌సైట్లతో మోసపోతున్న భక్తులు

ప్రజాశక్తి - తిరుమల: నకిలీ వెబ్‌సైట్లలో తిరుమల శ్రీవారి టికెట్ల పేరుతో జరుగుతున్న మోసాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి. శ్రీవారి దర్శనం టికెట్ల పేరుతో భక్తులను నిలువునా దోచుకుంటున్నారు మోసగాళ్లు. మరో నకిలీ టికెట్ల మోసం వెలుగులోకి వచ్చింది. శ్రీవారి తోమాల టికెట్ల పేరుతో జరిగిన ఘరానా మోసం బయటపడింది. శ్రీవారి తోమాల టికెట్ల పేరుతో ఓ కుటుంబం నుంచి రూ. 65 వేలు రాబట్టాడు దళారీ. కుటుంబం నుంచి డబ్బులు వసూలు చేసిన మోసగాడు నకిలీ టికెట్లు అంటగట్టాడు. దళారీ చేతిలో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి...తోమాల సేవ, అభిషేక సేవలు తనివి తీరా చూడాలని భావించిన కుటుంబం దళారీ మోసానికి బలయ్యింది.. టికెట్ల కోసం ముందుగా దళారీకి డబ్బులు చెల్లించి తీరా కొండకు చేరుకున్న తర్వాత తాము నకిలి టికెట్లు కొని మోసపోయామని గ్రహించారు బాధితులు. పది రోజుల ముందే ఒక వ్యక్తి మొబైల్ నుండి వచ్చిన తోమాల, అభిషేక సేవా టికెట్లను తమ ఫోన్ ద్వారా డౌన్లోడ్ చేసుకునే క్రమంలో అవి నకిలీవి అని తేలడంతో విస్తు పోయారు బాధితులు.వెంటనే తిరుమల వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్లగా... ఎక్కడైతే మొబైల్ ట్రాన్సాక్షన్ చేశారో ఆ పరిధి పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వాలని చెప్పారు పోలీసులు. తెలంగాణలోని సిరిసిల్లకు



Abhishekam
Report at : VQC-1,Tirumala on 04-07-2025 at 02:30AM
Person(s): 6
Laddu(s): 6
AS21092400851245 Tirumala Tirupati Devasthanams
Service : Srivari Temple -Abhishekam
Payment Mode : UPI
Tr. Date/Time : 18/06/2025 02:10 pm
Mobile No : XXXXXX1638
Pilgrim Address : Karimnagar, Telangana
Seva Amount : ₹9600/-
Adl.Laddu(s) : 0
Hundi Offerings : ₹0/-
Total Amount : ₹9600/-

SNo.	Pilgrim Name	Age	Gender	ID Type	ID Number
1	A Ramya	32	F	AADHAAR	XXXXXXXX1942
2	G Vishal	35	M	AADHAAR	XXXXXXXX8800
3	G Latha	52	F	AADHAAR	XXXXXXXX0643
4	G Srinivas	54	M	AADHAAR	XXXXXXXX1348
5	G Vijay	31	M	AADHAAR	XXXXXXXX1888
6	G Manisha	29	F	AADHAAR	XXXXXXXX6928

Important Information to the Pilgrims:
1. The reporting point for availing Seva is VQC1,Tirumala.
2. Pilgrims who book for Seva should bring the printed copy of their receipt
3. At the time of entry, all the pilgrims should carry seva ticket and shall produce the same original photo id proof during booking.
4. All the pilgrims shall report as per the prescribed time only and should not carry any luggage/electronic gadgets while reporting.
5. Pilgrims shall wear traditional dress only. Male: dhoti and upper cloth. Female: saree/Half saree/chudidar with Duppatta.
6. All the pilgrims in group ticket have to report together.
7. Entry with chappals/shoes is not permitted into the queue lines, mada streets and Temple.
8. Children [below 12 years] of age are not permitted for morning sevas [Thomala, Archana, Astadalam & Abhishekam].
9. Pilgrim(s) shall collect the Prasadam within 24 Hrs from the reporting time for

చెందిన విజయ్ అనే ప్రైవేట్ బ్యాంకు ఉద్యోగి తన మిత్రుడి ద్వారా బాలాజీ అనే దళారీ నంబరు పొందాడు. బాలాజి కోరిన దర్శనం చేయిస్తాడని చెప్పడంతో అతనిని సంప్రదించి పలు దఫాలుగా రూ. 65వేలు పంపాడు. అందుకు పది రోజుల క్రితం విజయ్ కుటుంబ సభ్యులు ఐదు మంది పేర్లతో టీటీడీ లోగో కలిగిన నకిలీ తోమాల సేవ టికెట్లను నెట్ లో తయారు చేసి.. విజయ్ మొబైల్ కి పంపాడు బాలాజీ. స్వామివారి తోమాల సేవలో పాల్గొనేందుకు బుధవారం కుటుంబంతో కలిసి తిరుమలకు చేరుకున్నారు. ఎందుకైనా మంచిదే అని తిరుపతిలో ఉచిత టైమ్ స్లాట్ టోకెన్లు కూడా తీసుకున్నారు బాధితులు. దర్శనానికి వెళ్లే ముందు బాలాజీకి ఫోన్ చేయగా అతను లిఫ్ట్ చేయకపోగా మెసేజ్ లకు కూడా స్పందించలేదు. దీంతో అనుమానం వచ్చి ఆరా తీయగా అసలు విషయం బయటపడింది. రెఫరెన్స్ లేకుండా దర్శనం టికెట్ మంజూరు కాదని.. ఎంతటి వీఐపీ అయినా ప్రోటోకాల్ పరిధిలో ఉన్నవారు స్వయంగా వస్తేనే తోమాల లేదా ఇద్దరికి మాత్రమే టికెట్లు మంజూరు చేస్తారని తెలిపారు సిబ్బంది. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు చేసేదేమీ లేక స్వామివారి ఉచిత దర్శనం చేసుకొని తిరుగు ప్రయాణం అయ్యారు.

దళారులు శ్రీవారి భక్తులను మోసం చేసేందుకు రక రకాల కొత్త మార్గాలను ఉపయోగించి దోచేస్తున్నారని... ఇటువంటి మోసాలపై ఇటు టీటీడీ, అటు పోలీసులు బయట వ్యక్తులను నమ్మకండి... టీటీడీ అధికారిక వెబ్సైట్ ద్వారానే దర్శనం టికెట్లను బుక్ చేసుకోవాలని పదే పదే కోరుతున్నప్పటికీ తరచూ ఇలాంటి ఘటనలతో భక్తులు మోసపోతూనే ఉన్నారు. నకిలీ టికెట్లతో భక్తులను మోసం చేసిన బాలాజీ బ్యాంక్ అకౌంట్ కడప జిల్లా ఒంటిమిట్టలో ఉన్నట్లు తెలిపాడు బాధితుడు.

వైభవంగా రథోత్సవం

ప్రజాశక్తి- కార్వేటినగరం: మహాభారత వార్షికోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవం వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువ జామున అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి అర్చనలు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం శ్రీద్రౌపదీ, ధర్మరాజుల స్వామివారికి ఉభయదారులు కరణీకులు సమర్పించిన పట్టువస్త్రాలు, సుగంధ భరిత పుష్పమాలికలు, విశేష ఆభరణాలతో సుందరంగా అలంకరించారు. అలాగే కరణీక కులస్తులు నూతనంగా నిర్మంచిన రథంపై కొలువుదీర్చి మంగళ వాయిద్యాలు, బాణాసంచాలు పేల్చి అత్యంత వైభవంగా గ్రామ వీధుల్లో ఊరేగించారు. భక్తులు ఉప్పు, మిరియాలు స్వామివారిపై చల్లారు. ఈ క్రమంలో భాగంగా భాగవతారిణి రెడ్డెమ్మ హరికథ కాలక్షేపాన్ని కనులకు కట్టినట్లు వివరించారు. మధ్యాహ్నం వెంకటేశ్వర ఆటో యూనియన్ వారి బృందం భక్తులకు అన్నదానం చేపట్టారు. ఆలయ అధ్యక్షుడు రవియాదవ్, ప్రధాన కార్యదర్శి గౌతంరాజు, ఉపాధ్యక్షుడు కట్ల రవిరెడ్డి, కోశాధికారి లక్ష్మీపతి, ఉప కోశాధికారి సాయిరాయల్, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా మెకానిక్ డే..

ప్రజాశక్తి- బంగారుపాళ్యం: వాహనాల మరమ్మతులు చేపట్టే మెకానిక్‌లకు ప్రపంచ మెకానిక్ డే సందర్భంగా మండల మెకానికల్ అధ్యక్షులు పురుషోత్తం శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం మండల కేంద్రంలోని మెకానిక్ డే కార్యక్రమంలో భాగంగా జెండా ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ మెకానిక్ డేని జరుపుకోవడం సంతోషంగా ఉందని కేక్ కట్ చేసి అందరూ పంచుకున్నారు. షౌకత్, రసూల్, ఢిల్లీ పలువురు మెకానిక్‌లు పాల్గొన్నారు.

యువిన్‌పై శిక్షణా కార్యక్రమం

ప్రజాశక్తి- యాదమరి: జోడిచింతల స్వచ్ఛంద సేవాసంస్థ కార్యాలయంలో యు విన్‌పై శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి చిత్తూరు జిల్లా కోఆర్డినేటర్ శివరామకృష్ణ హాజరై యు విన్ యాపులపై అవగాహన కల్పించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని వివరాలను ఏ విధంగా నమోదు చేయాలని ఏఎన్ఎంలకు ఎంఎల్‌హెచ్‌పిలకు యువిన్ యాప్ ఇమ్యూనైజేషన్ బెనిఫిసిరీస్ డీటెయిల్స్ గురించి ట్రైనింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ అనిల్ కుమార్, ఎంబీబీఎస్ మెడికల్ ఆఫీసర్ కమ్యూనిటీ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ గెజిటెడ్ శ్రీనివాస్‌మూర్తి, శాంతి, సెల్వరాణి, లక్ష్మీపతి పాల్గొన్నారు.

సుకన్యకు డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - క్యాంపస్ : యస్వీయు జంతు శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని టి.సుకన్యకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వర్శిటీ పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ రాజా మాణిక్యం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమె అదే విభాగానికి చెందిన అధ్యాపకులు

ఆచార్య కిశోర్ పర్యవేక్షణలో " ఎవాలు యేషన్ ఆఫ్ బయోకెమికల్ పెరామీటర్స్ ఇన్ స్ట్రెప్టోజొటాసిన్ (ఎస్టిజడ్) ఇండ్యూజ్డ్ టైప్ టు డయాబెటిక్ ర్యాట్ అసోసియే టెడ్ విత్ ది ట్రీట్మెంట్ ఆఫ్ మెట్ ఫార్మిన్ అలాంగ్ విత్ మెగ్నీషియం అండ్ విటమిన్ డి" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయానికి సమర్పిం చినందుకు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. పలువురు అధ్యాపకులు, పరిశోధకులు ఆమెకు అభినందనలు తెలిపారు.

ప్రజల కష్టాలు తెలుసుకునేందుకే..

సుపరిపాలన తొలి అడుగు, ఇంటింటికీ ఎమ్మెల్యే కార్యక్రమం

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ అనుభవంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నారని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికి మీ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని రెండవ రోజు గురువారం చిత్తూరు నగరపాలక పరిధిలో 5, 6 వార్డుల్లో నిర్వహించారు. సంజయ్ గాంధీనగర్ కాలనీలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను, సంక్షేమ, అభివద్ధి కార్యక్రమాలను వివరించారు. మేయర్ ఎస్ అముద, చుడా ఛైర్ పర్సన్ కఠారి హేమలత, చిత్తూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు సిఆర్ రాజన్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, నియోజకవర్గ పరిశీలకులు మారుతి పాల్గొన్నారు.



చిత్తూరులో..

ఎస్ఆర్ పురం: టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ముద్దుగుప్పం గ్రామపంచాయతీ చొక్కామడుగు గ్రామం, ముద్దికుప్పం పంచాయతీలోని గ్రామాలలో కుమార్ అధ్యక్షతన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలను అందించారు. గంధమనేని రాజశేఖర్ నాయుడు, చొక్కా మడుగు కుమార్, బాలాజీ నాయుడు పాల్గొన్నారు.

సోమల: కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటికి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు ఆధ్వర్యంలో చెన్నయ్యగారిపల్లెలో నిర్వహించారు. మండల ఉపాధ్యక్షుడు పీఎం మల్లికార్జున, చినబాబు, శంకర, అష్రఫ్ అలీ, చాణక్య పాల్గొన్నారు.

మహిళా పాడి రైతులను సన్మానించిన శ్రీజ యాజమాన్యం

ప్రజాశక్తి- కుప్పం రూరల్ : శ్రీజ మహిళా మిల్క్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ 11వ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. వర్చువల్‌గా సంస్థ సీఈఓ తిమ్మప్ప, హెడ్ ప్రొక్యూర్మెంట్ రాజేంద్ర బాబు, పిఐబి హెడ్ నిశాంత్ పాల్గొన్నారు. వారు శ్రీజ సంస్థ 11 సంవత్సరాల ప్రస్థానాన్ని, విజయాలను, మహిళా సభ్యుల పాత్రను వివరించారు. అనతికాలం నుండి సంస్థ అభివృద్ధికి సహకరించిన మహిళా పాడి రైతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు, బహుమతులు అందించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో బోర్డు అఫ్ డైరెక్టర్స్ రెడ్డమ్మ, గిరిజ, డెయిరీ ఏపీఎం పార్వతమ్మ, ఏరియా పిఐబి హరి, ఏరియా సూపర్వైజర్స్ పాల్గొన్నారు.

మహిళా పాడి రైతులను సన్మానిస్తున్న దృశ్యం

ఉప్మాలో ' జెర్రి'

ముగ్గురు విద్యార్థినులకు అస్వస్థత

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : బీసీ బాలుర హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటన మరవకముందే శ్రీకాళహస్తిలో మరో ఘటన చోటు చేసుకుంది. ఉదయం అల్పాహారంలో జెర్రి పడిన ఉప్మా తిని ముగ్గురు విద్యార్థినులు అస్వస్థతకు గురైన సంఘటన గురువారం బీసీ మహిళా హాస్టల్ లో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. బీసీ మహిళా వసతి గహంలో సుమారు 65 మంది ఇంటర్, డిగ్రీ, పీజీ చదివే మహిళా విద్యార్థినులు ఉన్నారు. గురువారం అల్పాహారంలో భాగంగా వీరికి ఉప్మా వడ్డించారు. అయితే ఇంటర్ చదువుతున్న ముగ్గురు విద్యార్థినుల్లో ఒకరికి జెర్రీ తో కూడిన ఉప్మా వచ్చింది. దీంతో విద్యార్థినిలు ఒక్కసారిగా కేకలు వేయడంతో తోటి విద్యార్థులు కూడా విషయం తెలుసుకొని ఉప్మాను పారబోశారు. ఈ క్రమంలో ప్రత్యామ్నాయ ఆహారం అందించకపోవడంతో అర్ధాకలితో వెళ్లిన ఇంటర్ విద్యార్థినిలు ప్రార్థన సమయంలో అస్వస్థతకు గురై కింద పడిపోయారు. దీంతో వారిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ప్రస్తుతం వారి పరిస్థితి బాగానే ఉంది. సమాచారం అందుకున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి విద్యార్థినులను పరామర్శించారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అస్వస్థతకు గురైన విద్యార్థినులను మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి పరామర్శించారు. గోరుముద్ద పాయే.. జెర్రి ముద్ద వచ్చే అంటూ విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే హాస్టల్లో ఫుడ్ పాయిజన్ సంఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్లయ్య విద్యార్థినులను పరామర్శించారు. కూటమి ప్రభుత్వం మెనూను మార్చింది కానీ, అధికారుల తీరును కాదని విమర్శించారు. సంక్షేమ హాస్టల్లు, ప్రభుత్వ పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని రోజుకో అధికారి తనిఖీ చేయాల్సి ఉన్నా, ఆ దిశగా ఎవరూ అడుగులు వేయడం లేదని మండిపడ్డారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

కార్మిక సంఘాల సదస్సు పిలుపు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: లేబర్‌కోడ్‌ల రద్దుకై దేశవ్యాప్తంగా జులై 9న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాల సదస్సు పిలుపునిచ్చింది. వేమన విజ్ఞాన కేంద్రంలో సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్‌టియు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జిల్లా సదస్సు గురువారం జరిగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు జి. బాలసుబ్రమణ్యం, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు పి. వెంకటరత్నం మాట్లాడుతూ ప్రస్తుత ఎన్‌డిఎ ప్రభుత్వం అత్యంత దారుణంగా కార్మికుల హక్కులను హరించి వేస్తోందన్నారు. 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా మారుస్తూ, అత్యంత ప్రధానమైన 29 కార్మిక చట్టాలను, హక్కులను యాజమాన్యాలకు అనుగుణంగా మారుస్తోందన్నారు. ఇఎస్ఐ, ఇపిఎఫ్, గ్రాట్యూటీ సౌకర్యాలన్నింటినీ యాజమాన్యాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడేలా మార్పులు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో లేబర్‌కోడ్‌లు అమల్లోకి వస్తే మరింత ఉల్లంఘనకు పాల్పడే అవకాశం ఉందన్నారు. నేతలు టి.సుబ్రమణ్యం, ఎన్.మాధవ్, కెవైరాజా, లోకేష్, మురళీధర్, బుజ్జి, చిన్న, మునిరాజ, గోవిందస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'ప్రజాశక్తి' తీసుకొచ్చిన 'సార్వత్రిక సమ్మె' ప్రత్యేక సంచికను నేతలు ఆవిష్కరించారు. రేణిగుంటలో సిఐటియు విస్తృతస్థాయి సమావేశం సెల్వరాజ్ అధ్యక్షతన జరిగింది. కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, కార్మికవర్గానికి నష్టం చేసే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ధనమ్మ, అంబిక, రాజశేఖర్, రవి, సుబ్రమణ్యం, దస్తగిరి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

సేవారంగం బలోపేతంతోనే అభివృద్ధి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్: సేవారంగం బలోపేతంతోనే తిరుపతి సమగ్ర అభివృద్ధి సాధిస్తుందని ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు, కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. తిరుపతి నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ కమిటీ సమావేశం గురువారం ఉదయం ఎంఎల్ఎ ఆరణి శ్రీనివాసులు అధ్యక్షతన జరిగింది. వికసిత భారత్ 2047 నాటికి నియోజకవర్గం ఏ విధంగా ఏఏ రంగాల్లో అభివృద్ధి జరుగుతుందనే అంచనాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వార్డు కార్యదర్శులు వివరించారు. 2029 నాటికి 10 మార్గదర్శకాల అమలుతో తిరుపతి అభివృద్ధిలో కీలక మైలురాయిని చేరుకోవడం సాధ్యమని కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. జీరో పావర్టీ సాధించడం కోసం పి4 అమలు చేస్తామన్నారు. మార్గదర్శకులకు తోడు బంగారు కుటుంబీకులను సమావేశానికి ఆహ్వానించారు. తిరుపతి నియోజకవర్గంలో ఏడువేల మంది బంగారు కుటుంబాలను గుర్తించారు. ఎంఎల్ఎ మాట్లాడుతూ టూరిజం అభివృద్ధితో నియోజకవర్గం అభివృద్ధి ముడిపడి ఉందన్నారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెడ్డింగ్ డెస్టినేషన్‌గా తిరుపతిని మరింత అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు. విజయవాడ, విశాఖపట్నంకు ధీటుగా తిరుపతిని అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలోనే నూతన రైల్వేస్టేషన్ అందుబాటులోకి రానుందని, ఇంటిగ్రేటెడ్ బస్టాండ్ నిర్మాణ పనులకు టెండర్లను పిలుస్తామని చెప్పారు. డిప్యూటీ మేయర్ ముద్ర నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్ పాల్గొన్నారు.

సౌకర్యాల కల్పనలో అలసత్వం వద్దు : కమిషనర్

తిరుపతి టౌన్ : ప్రజలకు సౌకర్యాల కల్పనలో అలసత్వం వద్దని, త్వరితగతిన పూర్తి చేయాలని కమిషనర్ ఎన్.మౌర్య ఆదేశించారు. గురువారం రెండో వార్డులోని రాజీవ్‌గాంధీ కాలనీ, గొల్లవానిగుంట, లీలామహల్ సమీపంలోని మధురానగర్ ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలను పరిశీలించారు. భూగర్భడ్రైనేజీ సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని, తిరిగి రాకుండా మరమ్మతులు చేయాలన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మున్సిపల్ ఇంజినీర్ తులసికుమార్ పాల్గొన్నారు.

గోవిందరాజ స్వామి ఆలయ సమీపంలో అగ్ని ప్రమాదం

ప్రజాశక్తి - తిరుపతి సిటీ: తిరుపతి శ్రీ గోవింద రాజస్వామి ఆల యం రాజ గోపురం సమీపంలో బుధవారం అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాద సంభవించింది. ప్రమాదం అర్ధరాత్రి జరగడంతో ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. జిల్లా అదనపు అగ్నిమాపక శాఖ అధికారి కిరణ్ కుమార్ రెడ్డి కథనం మేరకు తిరుపతి గోవిందరావు స్వామి ఆలయంలోని రాజగోపురం

ముందున్న శ్రుతి మెటల్స్ షాపులో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం చోటు చేసు కుంది. భారీ ఎత్తున మంటలు వ్యాపించాయి. అప్రమత్తమైన చుట్టుపక్కల వారు అగ్నిమాపక శాఖకు సమాచారం అందిం చారు. వారు ఫైర్ ఇంజన్లతో రెండు గంటల పాటు శ్రమించి మంటలను అదుపు చేశారు. షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదం సంభవించినట్లు అగ్నిమాపక శాఖ అధికారులు ప్రాథమి కంగా నిర్ధారించారు. ప్రమాదానికి గురైన షాపుకు ఎలాంటి ప్రమాద బీమా లేదని, అగ్నిమా పక భద్రత చర్యలు కూడా తీసుకోలేదని తెలిపారు. సుమారు 30 లక్షల రూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని అంచనా వేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మేయర్ డాక్టర్ శిరీష

అగ్ని ప్రమాదం చోటు చేసుకున్న సన్నిధి ప్రాంతాన్ని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష సందర్శించారు. నగర పాలక సంస్థ విపత్తు నివారణ, అగ్ని మాపక శాఖ అధికారి శ్రీనివాస రావుతో కలిసి అగ్ని ప్రమాదానికి గురైన షాపును, సన్నిధి వీధిలో ఉన్న ఇతర షాపులను సందర్శించి ఘటన కారణాలను అడిగి తెలుసుకున్నారు. అగ్ని ప్రమాదానికి గురి అయిన షాపుతో సహా మొత్తం పరిస్తితిపై నివేదిక ఇవ్వాలని నగర పాలక సంస్థ విపత్తు నివారణ శాఖను ఆదేశించారు.

శ్రీచైతన్యలో గ్రీన్ ఇండియా మిషన్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : స్థానిక జయరాంరావు వీధిలో ఉన్న శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం గ్రీన్ ఇండియా మిషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు చేత స్కూల్ ప్రాంగణంలో మొక్కలు నాటించారు. గొ గ్రీన్. క్లీన్ ఇండియా అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వ హించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ సుకన్య మాట్లాడుతూ పర్యావరణ మార్పులను, కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు చెట్లు సహాయపడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధాకర్, డీన్ రమేష్, ప్రైమరీ ఇంచార్జ్ మాధవి లత, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ గౌరీ, ఏవో శివకృష్ణ, అర్చన తదితరులు పాల్గొన్నారు.

మోడల్ ప్రైమరీ పాఠశాల తనిఖీ

ప్రజాశక్తి - తిరుపతి : తడ మండల అభివృద్ధి అధికారి శేఖర్ నాయక్ అండగుండాల మోడల్ ప్రైమరీ స్కూల్‌ను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులతో కలిసి రాగి జావ సేవించి సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం శుచిగా, రుచిగా వడ్డించాలని నిర్వాహకులకు ఆదేశించారు. పాఠశాలలోని కలుపు మొక్కలను తొలగించి, ఆవరణను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఎస్టీ పిల్లల ఆధార్ కార్డులు నమోదుకు సంబంధించి హెడ్ మాస్టర్ నివేదించగా సత్వరం ఆ విషయంలో వి.ఆర్.ఓ.లకు తగిన ఆదేశాలు ఇస్తామని ప్రతి విద్యార్థి బడిలో ఉండే విధంగా చూడాలని సూచించారు.

విద్యార్థులకు వ్యాపార నైపుణ్యం అవసరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : విద్యార్థులలో వ్యాపార నైపుణ్యాలను, సృజనాత్మక శక్తులను వృద్ధి చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐక్యరాజ్యసమితిలోని యూనిసెఫ్‌తో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో కలసి సంయుక్త ఆధ్వర్యంలో 'యూత్ ఫర్ సోషల్ ఇంపాక్ట్' కార్యక్రమం ప్రారంభించిందని డాక్టర్ చంద్రమౌళి తెలిపారు. ఈ విషయమై బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి కోటేశ్వరయ్య, కార్యక్రమ కళాశాల కోఆర్డినేటర్లు డాక్టర్ తిరుమలయ్య, డాక్టర్ నర్సింహారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.